షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 22 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## గరియాబంద్‌లో భారీ ఎన్‌కౌంటర్

- 20 మంది మావోయిస్టులు మృతి
- ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- అటవీ ప్రాంతంలో 60 మందికిపైగా మావోయిస్టులు అక్కడ దాక్కున్నట్లు సమాచారం మేరకు బలగాలు ఆపరేషన్
- డబుల్ ఇంజిన్ సర్కారులో 2026 నాటికి ఛత్తీస్‌గఢ్ నక్సలిజం నుంచి విముక్తి

## వచ్చే కేంద్ర బడ్జెట్ 2025తో యువతకు ఉద్యోగాలు




- కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడి
- ముఖ్యంగా సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్‌పై ప్రత్యేక ఫోకస్
- ప్రపంచ సెమీకండక్టర్ పరిశ్రమలో భారత్ స్థానాన్ని బలోపేతం చేయడంలో గణనీయమైన పురోగతి సాధించింది
- కేంద్ర ప్రభుత్వం 16 సెమీకండక్టర్ డిజైన్ కంపెనీలకు, ఐదు సెమీకండక్టర్ ప్రాజెక్టులను ఆమోదించింది
- సెమీకండక్టర్స్, డిస్‌ప్లే తయారీకి భారత్‌ని గ్లోబల్ హబ్‌గా మార్చడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం



## మహాకుంభ్‌కు మోదీ..

- మహాకుంభ్ మేళాకు ప్రముఖుల సందడి
- ప్రధాన నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న తేదీన మహాకుంభమేళాలో పాల్గొంటారని విశ్వసనీయ వర్గాల సమాచారం.
- కేంద్ర హోం మంత్రి అమిత్‌షా జనవరి 27న
- ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఫిబ్రవరి 1న హాజరుకానున్నారు.

# పెట్టుబడుల వేట

- దావోస్ పర్యటనలో తెలంగాణ ప్రభుత్వం తొలి ఒప్పందం
- యూనిలీవర్ వంటి గ్లోబల్ ఎఫ్ఎంసీజీ దిగ్గజ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, వ్యాపార అవకాశాలపై సీఎం రేవంత్ బృందం చర్చించారు.
- వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్‌లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత
- కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు అంగీకారం
- ఈసారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలు




**దావోస్**

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఇఎఫ్) 2025 వార్షిక సదస్సులో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల వేట ప్రారంభమైంది. ఈ మేరకు దావోస్‌లో తెలంగాణ ప్రభుత్వం తొలి ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్‌లో యూనిలీవర్ సీఈఓ హీన్ షూమేకర్, చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు , అధికారుల బృందం మంగళవారం సమావేశమయ్యారు. యూనిలీవర్ వంటి గ్లోబల్ FMCG దిగ్గజ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, వ్యాపార అవకాశాలపై సీఎం రేవంత్ బృందం చర్చించారు. ఈ మేరకు దావోస్ పర్యటనలో తొలి ఒప్పందం చేసుకున్నారు. యూనిలివర్ కంపెనీ గ్లోబల్ సీఈవోతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు - మిగతా3లో



- ఇకనైనా పెండింగ్ బిల్లులు చెల్లించండి
- కలిసికట్టుగా పనిచేద్దాం అభివృద్ధి చేసుకుందాం
- కొట్లాడుకునే జమానా పోయింది
- గతంలో నన్ను ఏ కార్యక్రమానికీ పిలవలేదు
- బెజ్జంకి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఫంక్షన్ హాలు ప్రారంభోత్సవంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు

**బెజ్జంకి**

రాష్ట్రంలో మాజీ సర్పంచులంతా పెండింగ్ బిల్లులు రాక అల్లాడుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి రాష్ట్ర ప్రభుత్వం వారి ఆవేదనను అర్థం చేసుకుని వెంటనే ఆ బిల్లులను చెల్లించి వేలాది మంది సర్పంచులను ఆదుకోవాలని కోరారు. జెండాలను, ఎజెండాలను, బేషజాలను పక్కనపెట్టి అభివృద్దే లక్ష్యంగా పనిచేద్దామని సూచించారు. రాష్ట్రాభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్ని - మిగతా3లో



## టర్కీ అగ్నిప్రమాదం

- 66కు పెరిగిన మృతుల సంఖ్య
- క్షతగాత్రుల సంఖ్య 51కి చేరింది
- ప్రమాదం జరిగినప్పుడు 234 మంది గెస్టులు ఉన్నట్లు అంచనా




## ఆ రంగంలో కొత్తగా 5 లక్షల ఉద్యోగాలు

- గుడ్ న్యూస్ చెప్పిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- ఈ మేరకు నైపుణ్యాభివృద్ధి, సామర్థ్యం పెంపుదలపై ఆయా రాష్ట్రాలు దృష్టి సారించాలి
- దేశానికి ఏడాదికి 2 బిలియన్ టన్నుల బొగ్గు అవసరం
- 2040 నాటికి డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుకుంటుంది

**హైదరాబాద్**

విద్యుదుత్పత్తిలో బొగ్గు వినియోగం దాదాపుగా తగ్గినా, పునరుత్పాదక ఇంధన వనరుల వైపు మళ్లడం వల్ల బొగ్గు రంగం రాబోయే కొన్నేళ్లలో ఐదు లక్షల కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు నైపుణ్యాభివృద్ధి, సామర్థ్యం పెంపుదలపై రాష్ట్రాలు - మిగతా3లో

# కాళేశ్వరం టెన్షన్



- కాళేశ్వరం ప్రాజెక్టులో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, ఈటెల రాజేందర్ చుట్టూ ఉచ్చు బిగుస్తున్నట్లు కనిపిస్తోంది
- రేపో మాపో కమిషన్ వీరికి నోటీసులు ఇవ్వాలని ఆలోచన చేస్తోంది
- వారికి వ్యతిరేకంగా బలమైన సాక్షాధారాలను సిద్ధం చేసింది

**హైదరాబాద్**

బీఆర్ఎస్ కీలక నేతలకు కష్టాలు రెట్టింపు అయ్యాయి. కాళేశ్వరం ప్రాజెక్టులో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, ఈటెల రాజేందర్ చుట్టూ ఉచ్చు బిగుస్తున్నట్లు కనిపిస్తోంది. రేపో మాపో కమిషన్ వీరికి నోటీసులు ఇవ్వాలని ఆలోచన చేస్తోంది. వారికి వ్యతిరేకంగా బలమైన సాక్షాధారాలను సిద్ధం చేసింది. ఇప్పటివరకే సేకరించిన ఆధారాలతో మాజీలను విచారించే పనిలో నిమగ్నమైనట్లు సమాచారంకేవలం పైసలు కోసం నిబంధనలకు తిలోధకాలు ఇచ్చినట్టు అంచనాకు వచ్చింది. ముఖ్యంగా రూల్స్ బ్రేక్ చేసి మరీ, అప్పట్లో అధికారులు ఆనాటి ప్రభుత్వ పెద్దలకు అన్నివిధాలుగా సహకరించినట్టు గుర్తించింది. ఈ ప్రాజెక్టుపై కాగ్ లేవనెత్తిన అంశాలు, విజిలెన్స్ రిపోర్టు, అఫిడవిట్లు వంటి నివేదికలను జ్యుడీషియల్ కమిషన్ పరిగణనలోకి తీసుకున్నట్లు సమాచారం.ఇప్పటివరకు బ్యారేజీలు, పంప్ హౌస్‌ల నిర్మాణం, సివిల్ వర్క్స్ వరకు పరిమితమైన అవినీతి,చివరకు విదేశాల నుంచి తెచ్చిన మోటార్ల కొనుగోలులో భారీగా - మిగతా3లో

# ఎయిర్ అంబులెన్స్, కార్... రెడీ



**ముంబై :** ఇండియా మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 ఆటో రంగ కంపెనీలు అనేక కార్లు, స్కూటర్లు, సోలార్ ఈవీలను విడుదల చేశాయి. ఇంకా మరిన్ని కార్లను ప్రవేశపెట్టనున్నాయి. కానీ వీటన్నింటి మధ్య ఏరోస్పేస్ స్టార్టప్ కంపెనీ సరళా ఏవియేషన్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఇండియా ఎక్స్‌పోలో కంపెనీ ప్రోటోటైప్ జీరో ఎయిర్ టాక్సీని ప్రవేశపెట్టింది. దీనిపై అభిమానుల్లో చాలా చర్చ జరుగుతోంది. ఈ టాక్సీ ప్రత్యేకత ఏమిటో ఈ కథనంలో చూద్దాం.చెందిన సరళ ఏవియేషన్ కంపెనీ ఎయిర్ టాక్సీ ని ఆవిష్కరించింది. ఈ టాక్సీ గంటకు 250 కి.మీ వేగంతో ప్రయాణించగలదు. ఇది తక్కువ దూర ప్రయాణాలకు మాత్రమే అని కంపెనీ తెలిపింది. ఇది 30 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదు. గరిష్టంగా 680 కిలోల భారాన్ని మోయగలదు.సరళా ఏవియేషన్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో అడ్రియన్ ష్మిత్ మాట్లాడుతూ.. జీరో అనేది కేవలం సాంకేతిక విజయం మాత్రమే కాదు. భారతదేశంలో పట్టణ చలనశీలతను పునర్నిర్వచించాలనే మా దార్శనికతను ఇది ప్రతిబింబిస్తుంది. దీని కారణంగా రద్దీగా ఉండే ప్రాంతాల్లోని ప్రజలు తక్కువ దూరం ప్రయాణించడానికి ఎక్కువ సమయం వెచ్చించాల్సిన అవసరం ఉండదు. ఒకేసారి ఆరుగురు ప్రయాణికులు ప్రయాణించగలుగుతారు. 2028 నాటికి బెంగళూరులో ఎలక్ట్రిక్ ఫ్లయింగ్ టాక్సీలను ప్రారంభించాలని కంపెనీ యోచిస్తోందిసరళా ఏవియేషన్‌ను అక్టోబర్ 2023లో అడ్రియన్ ష్మిత్, రాకేష్ గావోంకర్, శివం చౌహాన్ స్థాపించారు. ఈ స్టార్టప్ ఇటీవల యాక్సెల్ నేతృత్వంలోని సిరీస్ ం నిధులలో 10 మిలియన్ అమెరికన్ డాలర్లను సేకరించింది. ఫ్లిప్‌కార్ట్ సహ వ్యవస్థాపకుడు బిన్నీ బన్సాల్, జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ కూడా పాల్గొన్నారు. ఈ కంపెనీకి భారతదేశపు మొట్టమొదటి మహిళా పైలట్ సరళా థక్రాల్ పేరు పెట్టారు.బెంగళూరు తర్వాత ముంబై, ఢిల్లీ వంటి నగరాల్లో కూడా తమ ప్రాజెక్టును ప్రారంభిస్తామని సరళ ఏవియేషన్ తెలిపింది. ఇది కాకుండా తక్షణ వైద్య సేవలను అందించడానికి కంపెనీ ఉచిత అంబులెన్స్ సేవను ప్రారంభిస్తుంది.

# వచ్చే కేంద్ర బడ్జెట్ 2025తో యువతకు ఉద్యోగాలు




**న్యూఢిల్లీ :** మరికొన్ని వారాల్లో కేంద్ర బడ్జెట్ 2025-26 రానుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈసారి కేంద్ర బడ్జెట్ ప్రకటనలో కీలక విషయాలు ప్రస్తావించనుంది. ముఖ్యంగా సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ మానుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్‌పై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. ఈ మేరకు తాజాగా సోషల్ మీడియాలో ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ పోస్ట్ పెట్టింది. అందులో సెమీకండక్టర్స్, డిస్‌ప్లే మాన్యుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్ అభివృద్ధి కోసం.. ప్రోగ్రామ్ సెమీకండక్టర్ ప్యాకేజింగ్, సెమీకండక్టర్ డిజైనింగ్ కంపెనీలకు మద్దతు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. 2021, డిసెంబర్ 15వ తేదీన ఆమోదించబడిన సెమికాన్ ఇండియా ప్రోగ్రామ్ ప్రపంచ సెమీకండక్టర్ పరిశ్రమలో భారత్ స్థానాన్ని బలోపేతం చేయడంలో గణనీయమైన పురోగతి సాధించింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం 16 సెమీకండక్టర్ డిజైన్ కంపెనీలకు, ఐదు సెమీకండక్టర్ ప్రాజెక్టులను ఆమోదించింది. ఈ ప్రాజెక్టులు మొత్తం రూ.1.52 లక్షల కోట్ల పెట్టుబడిని ఆకర్షిస్తాయని అంచనా. అంతేకాకుండా, దేశ యువతకు ఈ ప్రాజెక్టుల ద్వారా దాదాపు 25 వేల ప్రత్యక్ష ఉద్యోగాలను, మరో 60 వేల పరోక్ష ఉద్యోగాలను సృష్టిస్తాయని అంచనా వేస్తున్నారు. ఇది దేశ సాంకేతిక శ్రామికశక్తిని పెంచడంలో కీలక మైలురాయిగా మారనుంది. సెమీకండక్టర్ల ప్యాకేజింగ్, డిజైనింగ్‌లో పాల్గొన్న కంపెనీలకు ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలను అందించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. సెమీకండక్టర్స్, డిస్‌ప్లే తయారీకి భారత్‌ని గ్లోబల్ హబ్‌గా మార్చడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ఇది విస్తృత ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం పురోగతికి కూడా దోహదపడనుంది. ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రొడక్షన్-లింక్డ్ ఇన్సెంటివ్ పథకం కింద రూ. 6.14 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తిని, రూ. 3.12 లక్షల కోట్ల ఎగుమతులు చేసింది. ఇది ఈ రంగంలో 1.28 లక్షలకు పైగా ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించింది. అంతేకాకుండా ఈ పథకం ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీ పవర్‌హౌస్‌గా భారత్‌ని బలోపేతం చేసింది. మునుముందు విక్షిత్ భారత్ సాధించడంలో కన్వర్జెన్స్, కమ్యూనికేషన్స్, బ్రాడ్‌బ్యాండ్ టెక్నాలజీస్ సాంకేతికతలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆశా భావం వ్యక్తంచేసింది. బలమైన పాలసీ ఫ్రేమ్‌వర్క్, పెట్టుబడులతో.. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ తయారీలో అగ్రగామిగా భారత్ ఎదగనుందని, ప్రపంచ సరఫరా చైన్‌కు, ఆర్థిక వృద్ధిని పెంపొందించడంలోనూ గణనీయంగా దోహదం చేయస్తుందని పేర్కొంది.

# మెగా ర్యాలీలతో హొరెత్తనున్న బీజేపీ ప్రచారం



**న్యూఢిల్లీ:** గెలుపే లక్ష్యంగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పావులు కదుపుతున్న భారతీయ జనాతా పార్టీ భారీ ర్యాలీలకు సిద్ధమవుతోంది. ప్రచారానికి మరో రెండు వారాలు మాత్రమే మిగిలి ఉండటంతో హేమాహేమీలు ప్రచారరంగంలోకి దిగుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, మనోహర్ లాల్ ఖట్టార్, నితిన్ గడ్కరి తదితత ప్రముఖులు సుడిగాలి ప్రచారం సాగించనున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం ఢిల్లీలో ప్రచారాన్ని తారాస్థాయికి తీసుకెళ్లనున్నారు. యోగి అదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామి, హిమంత బిస్వా శర్మ తదితరులు ప్రచారంలోకి దిగుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జనవరి చివరి వారంలో మూడు నుంచి నాలుగు ర్యాలీల్లో పాల్గొంటారు. పూర్వాంచల్ ఓటర్లను ఆకట్టుకునేందుకు జనవరి 23 నుంచి వరుస ర్యాలీల్లో యోగి ఆదిత్యనాథ్ దిగుతున్నారు. కిరారి, ఔటర్ ఢిల్లీ, కేశవ్ పూరమ్, వాయవ్య ఢిల్లీ, షహదర, కరోల్ బాగ్, నజఫ్‌గఢ్, మెహ్రౌలి, సౌత్ ఢిలలీ, మయూర్ విహార్ సహా పలు ప్రాంతాల్లో 14 ర్యాలీల్లో ఆయన పాల్గొంటారు. పూర్వాంచల్ ప్రముఖ నేతలైన రవి కిషన్, మనోజ్ తివారి, సమ్రాట్ చౌదరి, గిరిరాజ్ సింగ్ సైతం 23న పలు ర్యాలీల్లో పాల్గొంటారు. పూర్వాంచల్ ఓటర్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో బీజేపీ బైక్ ర్యాలీలు కూడా నిర్వహించనుంది. బీజేపీ ఇప్పటికే 2,500 చిన్న చిన్న సమావేశాలు, డ్రాయింగ్ రూమ్ సమావేశాలు నిర్వహించింది. మకర సంక్రాతి రోజున 50 బైఠక్‌లు (మీటింగ్స్) నిర్వహించింది. బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే కలిగే ప్రయోజనాలు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి ఆ పార్టీ తీసుకువెళ్తోంది. పూర్వాంచల్ ఓట్లర్లు దాదాపు 50 శాతం మంది ఢిల్లీలో ఉన్నట్టు అంచనా వేస్తున్న కమలనాథులు ప్రధానంగా ఆ ఓట్లపై దృష్టిసారిస్తున్నారు. పూర్వాంచల్ నుంచి వచ్చి మురికివాడల్లో ఉంటున్న ప్రజలను ఆకర్షించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగిస్తున్నారు. కాగా, ప్రధానమంత్రి మోదీ మంగళవారంనాడు 'మేరా బూత్ సబ్సే మజబూత్' ప్రోగ్రాంతో ఆన్‌లైన్‌లో బీజేపీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

# గరియాబంద్‌లో భారీ ఎన్‌కౌంటర్



ఛత్తీస్‌గఢ్ గరియాబంద్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ ఇప్పటి వరకు 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. ప్రస్తుతం సంఘటనా స్థలంలో ఇంకా ఎన్‌కౌంటర్ కొసాగుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. జిల్లాలోని కుల్హాది ఘాట్‌లోని అటవీ ప్రాంతాన్ని వెయ్యి మందికిపైగా భద్రతా బలగాలు అన్ని వైపులా చుట్టుముట్టాయి. అటవీ ప్రాంతంలో 60 మందికిపైగా మావోయిస్టులు అక్కడ దాక్కుట్లు సమాచారం మేరకు బలగాలు ఆపరేషన్ నిర్వహించాయి. ఎన్‌కౌంటర్‌లో ఓ జవాన్‌ను గాయపడ్డాడు. గాయపడ్డ జవాన్‌ను విమానంలో రాయ్‌పూర్‌కు తరలిస్తున్నారు. ఇప్పటి వరకు 16 మంది నక్సల్స్ మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు రాయ్‌పూర్ జోన్ ఐడీ అమ్రేష్ మిశ్రా తెలిపారు. సంఘటనా స్థలంలో ఏకే 47, ఎస్‌ఎల్‌ఆర్, ఇన్సాస్ తదితర ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్ జరుగుతుందన్నారు. మెయిన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుల్హాది ఘాట్ ప్రాంతంలో ఆదివారం రాత్రి నుంచి భద్రతా దళాలు, నక్సలైట్ల మధ్య ఎన్‌కౌంటర్ జరుగుతోందని.. ఇందులో పలువురు ప్రాణాలు కోల్పోయినట్లుగా సమాచారం అందిందని ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ సోషల్ మీడియా వేదికగా తెలిపారు. మార్చి 2026 నాటికి దేశం, రాష్ట్రంలో నక్సలైట్స్‌ను అంతం చేయాలనే ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంకల్పం మేరకు భద్రతా బలగాలు ఈ విషయంలో నిరంతరం విజయం సాధిస్తూ లక్ష్యం వైపు వేగంగా కదులుతున్నాయన్నారు. ఈ సందర్భంగా బలగాలకు ప్రశంసించిన ఆయన.. ధైర్య సాహసాలకు వందనం చేస్తున్నానన్నారు.

డబుల్ ఇంజిన్ సర్కారులో 2026 నాటికి ఛత్తీస్‌గఢ్ నక్సలిజం నుంచి విముక్తి పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్‌కౌంటర్‌లో తలపై కోటి రివార్డు ఉన్న జైరామ్ అలియాస్ చలపతి ప్రాణాలు కోల్పోయారు. ఆయన కేంద్ర కమిటీ సభ్యుడిగా పని చేస్తున్నట్లు సమాచారం. అలాగే, సీనియర్ మావోయిస్టు సైతం మృతి చెందినట్లు తెలుస్తున్నది. ఇక గరియాబంద్ ఆపరేషన్‌లో గ్రూప్ ఈ30, కోబ్రా 207, సీఆర్పీఎఫ్ 65, 211 బెటాలియన్, ఎస్ఓసీ నువాపాడా సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. ఛత్తీస్‌గఢ్, ఒడిశా దళాలు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. ఛత్తీస్‌గఢ్ నుంచి మూడు, ఛత్తీస్‌గఢ్ పోలీసు విభాగానికి చెందిన రెండు, సీఆర్పీఎఫ్‌కు చెందిన ఐదు బృందాలు పాల్గొన్నాయి.


## కంగనాకు కలిసి రాని కాలం

**ముంబై :** బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్ నటించిన.. ఎమర్జెన్సీ సినిమాను వివాదాలు వీడటం లేదు. సినిమా షూటింగ్ మొదలు విడుదలయ్యే వరకు అనేక ఆటంకాలను ఎదుర్కొన్న కంగనా.. మూవీ రిలీజ్ అయ్యాక కూడా నిరసనలను ఎదుర్కొంటున్నారు. పంజాబ్‌లో పలు సిక్కు సంఘాలు ఎమర్జెన్సీ సినిమాను బ్యాన్ చేయాలని ఆందోళనకు దిగాయి.మాజీ ప్రధానమంత్రి ఇందిరా జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఎమర్జెన్సీ సినిమా వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. బయోపిక్ మూవీని ప్రకటించినప్పటి నుంచి కాంగ్రెస్ అభ్యంతరం తెలుపుతూ వచ్చింది. సినిమా షూటింగ్ ముగిశాక సెన్సార్ సర్టిఫికెట్ కోసం కంగనా కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది. అన్ని అడ్డంకులను ఎదుర్కొన్న కంగనా సినిమాను రిలీజ్ చేశారు.ఎమర్జెన్సీ సినిమా రిలీజ్ అయ్యాక కూడా కంగనా నిరసనలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎమర్జెన్సీ సినిమా ప్రదర్శనను నిలిపివేయాలంటూ పంజాబ్‌లో ఆందోళనలు మిన్నంటాయి. పలు సిక్కు సంఘాలు థియేటర్ల ముందు ఆందోళనకు దిగాయి. అమృత్‌సర్‌లోని థియేటర్ల ముందు ఎస్జీపీసీ సభ్యులు నిరసనకు దిగారు. ఎమర్జెన్సీ చిత్రంపై బ్యాన్ విధించాలని డిమాండ్ చేశారు సిక్కు సంఘాల నేతలు. పరిస్థితి చేయి దాటితే పంజాబ్ ప్రభుత్వానిదే బాధ్యత అంటూ అల్టిమేటం జారీ చేశారు. దీంతో థియేటర్ల దగ్గర భద్రతను కట్టుదిట్టం చేసింది రాష్ట్రప్రభుత్వం.కంగనా రనౌత్ ఎంపీగా ఎన్నికయ్యాక కూడా ఇలాంటి సినిమాలు చేయడం సరికాదన్నారు సిక్కు సంఘాల నేతలు.

## సంజయ్ రాయ్‌కు జీవిత ఖైదు

**కోల్ కత్తా :** దేశవ్యాప్తంగా పెను సంచలనం రేపిన ఆర్జీకర్ ఆస్పత్రి ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం కేసులో కోల్‌కతాలోని సీల్దా కోర్టు జనవరి 18, శనివారం తీర్పు వెలువరించింది. నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా నిర్ధారించింది. తాజాగా జనవరి 20, సోమవారం అతడికి శిక్ష ఖరారు చేసింది. నిందితుడికి జీవితఖైదు(మరణించే వరకు జైల్లోనే) విధించింది. 50,000 జరిమానా కూడా వేస్తూ సీల్దా కోర్టు తీర్పునిచ్చింది. ఇక బాధితురాలి కుటుంబానికి రూ.17 లక్షల పరిహారం ఇవ్వాలని.. పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని సీల్దా కోర్టు ఆదేశించింది.గత ఏడాది ఆగస్ట్9వ తేదీన కోల్‌కతా ఆర్‌జీకర్ ఆస్పత్రిలో దారుణం జరిగింది. జూనియర్ డాక్టర్‌పై దారుణంగా అత్యాచారం చేసి చంపేశాడు ఉన్మాది సంజయ్‌రాయ్.. ఆగస్ట్ 10వ తేదీన సంజయ్‌రాయ్‌ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం చెలరేగింది. నవంబర్ 12న కోర్టు విచారణ ప్రారంభమైంది. పలుమార్లు ఇరు పక్షాల వాదనలు విన్న తర్వాత సీల్దా కోర్టు అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి అనిర్బన్ దాస్.. జనవరి 18న సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చుతూ తీర్పును వెల్లడించారు. ఃఔా 64 సెక్షన్‌తో అత్యాచారం కేసు , ఃఔా సెక్షన్ 66 కింద అత్యాచారంతో చనిపోవడానికి కారకుడయ్యాడని కేసు, ఃఔా 103(1) సెక్షన్‌తో హత్య కేసు కింద సంజయ్‌రాయ్‌ను దోషిగా నిర్ధారించింది కోర్టు.. నేరం జరిగిన 162 రోజుల తర్వాత ఈ కేసులో తీర్పు వచ్చింది.కోర్టులో వాదనలు సందర్భంగా నిందితుడికి ఉరి శిక్ష విధించాలని అఃఎ వాదించింది. భారత్ న్యాయ సంహిత సెక్షన్ 64, 66, 103(1) ప్రకారం దోషిగా తేలిన సంజయ్‌రాయ్‌కి ఉరే సరని వెర్షన్ వినిపించింది. అటు.. ఈ కేసులో తీర్పునకు ముందు సంజయ్‌రాయ్ తన వాదన చెప్పుకున్నాడు. విచారణ సమయంలో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని కోర్టుకు చెప్పాడు. ఎలాంటి కారణం లేకుండా తనపై అభియోగాలు మోపారని, బలవంతంగా పేపర్లపై సంతకాలు చేయించుకున్నారని అన్నాడు. తాను రుద్రాక్షమాల ధరిస్తానని చెప్పాడు.. తాను తప్పు చేసి ఉంటే, రుద్రాక్ష పూసలు తెగిపోయి ఉండాలని కానీ అలా జరగలేదని అన్నాడు. తాను ఎలాంటి తప్పు చేయలేదని సంజయ్ రాయ్ బుకాయించాడు. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి.. దోషికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిచ్చారు.

## మహాకుంభ్‌కు మోదీ..



**న్యూఢిల్లీ:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంగా ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహిస్తున్న 'మహాకుంభ్'కు కోట్లాదిగా భక్తులు తరలి వస్తున్నారు. జనవరి 13న ప్రారంభమై 45 రోజుల పాటు సాగే మహాకుంభ్ మేళాకు ప్రముఖుల సందడి కొనసాగనుంది. ప్రధాన నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న తేదీన మహాకుంభమేళాలో పాల్గొంటారని విశ్వసనీయ వర్గాల సమాచారం. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా జనవరి 27న, ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఫిబ్రవరి 1న హాజరుకానున్నారు. షెడ్యూల్ ప్రకారం అమిత్‌షా మహాకుంభ్ మేళాలో పవిత్ర స్నానం, గంగా హారతిలో పాల్గొనడంతో పాటు అధికారులతో కూడా సమావేశమవుతారు. ఆయన పర్యటన సందర్భంగా సెక్యూరిటీ ఏజెన్సీలు కూడా నిఘా ఏర్పాట్లను మరింత విస్తృతం చేశారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఫిబ్రవరి 10న ప్రయాగ్‌రాజ్ వస్తారు. ఈ సందర్భంగా ఆమె సిటీలో జరిగే పలు కార్యక్రమాల్లో కూడా పాల్గొంటారు. ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి.

**కీలకమైన నాలుగు పవిత్ర స్నానాలు**

మహాకుంభమేళా ప్రాంతంలో మంగళవారంనాడు దట్టమైన పొగమంచు, చలిగాలులు ఉన్నప్పటికీ భక్తులు లెక్కచేయకుండా పవిత్ర స్నానాలు ఆచరించారు. రాబోయే రోజుల్లో కీలకమైన 4 'షాహి స్నాన్'లు (పవిత్ర స్నానాలు) ఉండటంతో యాత్రికుల తాకిడి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. జనవరి 29న మౌన అమావాశ్య (రెండవ షాహి స్నాన్), ఫిబ్రవరి 3న వసంత పంచమి (మూడో సాహి స్నాన్), ఫిబ్రవరి 12న మాఘ పౌర్ణమి (మూడో షాహి స్నాన్), ఫిబ్రవరి 26 మహా శివరాత్రి (నాలుగో షాహి స్నాన్) ఉన్నాయి.

## టర్కీ అగ్నిప్రమాదం



టర్కీ లోని స్కీ రిసార్టు హోటల్ అగ్నిప్రమాదంలో మృతుల సంఖ్య 66కు పెరిగింది. క్షతగాత్రుల సంఖ్య 51కి చేరింది. బోలో ప్రావిన్స్‌లోని గ్రాండ్ కర్తాల్ హోటల్‌లో ఈ ప్రమాదం జరిగింది. 12 అంతస్తులు ఉన్న ఆ హోటల్‌లో తెల్లవారుజామున 3.30 గంటలకు అగ్నికీలలు ఎగిసిపడ్డాయి. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాద సమయంలో హోటల్లో కస్టమర్లు కొందరు బెడ్ షీట్లు, బ్లాంకెట్ల సాయంతో రూమ్‌ల నుంచి కిందకు వచ్చే ప్రయత్నంచేశారు. ప్రమాదం జరిగినప్పుడు 234 మంది గెస్టులు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. అందరూ నిద్రలో ఉన్నప్పుడు నిప్పు అంటుకున్నదని, వెంటనే బయటకు పరుగులు తీశామని ఓ స్కీయింగ్ ఇన్‌స్ట్రక్టర్ తెలిపారు. హోటల్ గదుల్లో పొగ కమ్ముకుపోవడంతో గెస్టులు ఫైర్ ఎస్కేప్‌ను గుర్తించడం కష్టంగా మారిందన్నారు. హోటల్‌కు చెందిన రూఫ్‌తోపాటు టాప్ ఫ్లోర్లు కూడా అగ్నిప్రమాదంలో కాలిపోయాయి. గ్రాండ్ కర్తాల్ హోటల్‌లో మొత్తం 161 రూమ్‌లు ఉన్నాయి. దేశ రాజధాని ఇస్తాంబుల్‌కు 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొరొగ్లు పర్వతాల్లో స్కీ రిసార్టు ఉన్నది. కాగా స్కూళ్లకు సెమిస్టర్ సెలువులు ఇవ్వడంతో రిసార్టులన్నీ పూర్తిగా గెస్టులతో నిండిపోయాయి. ప్రమాదం జరిగిన హోటల్ వద్దకు 30 ఫైర్ ట్రక్కులు, 28 అంబులెన్సులను పంపారు.

# దమ్మన్న పేట కోరుట్ల గ్రామ సభల్లో పాల్గొన్న జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 21:** మేడిపల్లి మండలంలోని దమ్మన్నపేట గ్రామం కోరుట్ల పట్టణంలోని 2 వార్డు లో జరుగుతున్న గ్రామ సభల్లో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. అలాగే అర్హులైన పేదవారికి ఏర్పాటు చేసిన గ్రామ సభల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే గ్రామ సభలలో 4 పథకాలకు ద్వారా ఎంపిక చేయబడిన అర్హుల జాబితా గ్రామ సభలు అర్హుల పేర్లను ప్రవేశపెట్టారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ నాలుగు పథకాల ద్వారా అధికారులందరూ క్షేత్రస్థాయిలో సర్వే చేసి అర్హులను జాబితా ఈరోజు గ్రామసభలో ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. గ్రామసభ ఆమోదంతో అర్హత పొందిన వారికి ఈ పథకాలు వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా లిస్టులో ఈ గ్రామంలో పేర్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా ఆత్మీయ భరోసా పథకాలు గ్రామ సభల ద్వారా ఏర్పాటు చేసిన కౌంటర్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ప్రతి పథకాన్ని అందజేస్తుందని అధికారులందరూ క్షేత్రస్థాయిలో అర్హులను గుర్తించి ప్రతి పథకానికి వర్తింపజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జివాకార్ రెడ్డి ఎమ్మార్వో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలి







జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 21** ప్రజల ప్రయోజనాలకోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం తెలిపారు. ఎల్లారెడ్డి పేట మండలంలోని నారాయణపూర్ గ్రామ పంచాయతీ లో నిర్వహించిన ప్రజా పరిపాలన సభలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ సత్తయ్య ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన 138 మంది కొత్తగా రేషన్ కార్డులకు అర్హులుగా గుర్తించి 2 రేషన్ షాపుల్లో రేషన్ కార్డులో మార్పులు చేర్పుల కోసం 165 మంది దరఖాస్తులను వాటిని ఆమోదించారు. ఇందిరమ్మ భరోసా పథకం కు 38 మందిని లబ్ధిదారులు గా గుర్తించి మరి కొందరు అర్హులు దరఖాస్తులు చేసుకున్నారు. 470 మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకోగా వారిలో అర్హులు అయిన వారిని గుర్తించేందుకు దరఖాస్తు చేసుకున్న వారందరి పేర్లను ప్రజా పాలన సభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారు ఎవరైనా ఉంటే ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని అన్నారు. పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన 4 పథకాలతో పేదలకు లబ్ది చేకూరు తుందన్నారు. రైతు రుణ మాఫీ ద్వారా 400 మంది రైతులకు రుణ మాఫీ జరిగిందని నారాయణ పూర్ గ్రామానికి చెందిన రైతులకు మూడు కోట్ల 60 లక్షల రూపాయల రుణ మాఫీ వర్తించిందని ఎఇ ఓ. శ్రీశైలం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జాఫర్ నాయకులు మహేందర్ నిమ్మ నారాయణరెడ్డి దొమ్మాటి రాజు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కొండాపూర్ పాఠశాల లో ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించిన జిల్లా విద్యాధికారి



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 21:** మేడిపల్లి మండలం కొండాపూర్ జిల్లా పరిషత్తు సెకండరీ పాటశాలలో ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు గ్రూపులుగా ఏర్పడి పలు వంటకాలు స్వయంగా తయారు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె. రాము నాయక్ పాల్గొని విద్యార్థుల వంటకాలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు అదే విధంగా విద్యార్థిని విద్యార్థులు జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని సూచించారు జిల్లా విద్యాశాఖాధికారి తో పాటు మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు హమీద్ ప్రధానోపాధ్యాయులు సత్తార్ ఖాలీద్ ఉపాధ్యాయులు సుధాకర్,మనోహర్, రాజేందర్ రెడ్డి, మల్హల్ రావు, చంద్ర ప్రకాష్ రెడ్డి,నరేష్,రాజేందర్, పవన్, నరసయ్య, దయాకర్,రుక్సానా, సదాలక్ష్మి, సుమలత, నవ్య లు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యలపై జోనల్ కమిషనర్ ను కలిసిన రవి కుమార్ యాదవ్



**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి జనవరి 21:** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని రోడ్లు, డ్రైనేజీ ,ట్రాఫిక్ సమస్యలు, మౌలిక వసతుల కల్పన పై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపు అన్ని డివిజన్ లలో చాల వరకు రోడ్లు , డ్రైనేజీ వ్యవస్థ పాడైపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని , అలాగే ఆఫీసులు అన్ని తెరుచుకున్నాయని ట్రాఫిక్ సమస్యలు కూడా పెరిగాయని ఇళ్లకు ఆఫీసులకు చేరుకోవడానికి గంటల తరబడి సమయం పడుతూ సాఫ్ట్ వేర్ ఉద్యోగులు, వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చాలా మంది ఇదే విషయాన్ని మా దృష్టికి తీసుకువచ్చారని కావున తక్షణమే రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ చేయాలని, ట్రాఫిక్ సమస్యలు తీర్చడానికి రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామి ఇవ్వడం జరిగిందన్నారు.

## ఎల్లారెడ్డి పేట ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండలం ప్రతినిధి జనవరి 21:** ఎల్లారెడ్డి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అరోగ్య కార్యకర్తలు సిబ్బందితో సమావేశమై ప్రజల ఆరోగ్యం కొరకు ప్రభుత్వం నిర్వహించే నేషనల్ ప్రోగ్రామ్ లపై సెంటర్ ల వారిగా రివ్యూ చేశారు. అన్ని ప్రోగ్రామ్ లను నిర్వహించి సిబ్బందికి ఇచ్చిన టార్గెట్ లు పూర్తి చేయాలని ఆసుపత్రిలోని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత తో పాటు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ వేణు గోపాల్ , మండల వైద్యాధికారి డాక్టర్ సరియ అంజుమ్ రాజేందర్ డిపిఓ , డిడిఎం కార్తీక్ పిహెచ్ ఎన్ రజని , సూపర్వైజర్ లు, ఎంఎల్ హెచ్ పిలు, ఎ ఎన్ఎంలు పాల్గొన్నారు.

## నూతన డ్రైనేజీ పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 21:** శ్రీరంగాపురం మండల పరిధిలోని కంబాళాపురం గ్రామంలో నూతన డ్రైనేజీ పనులు ప్రారంభించిన మండల కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి పాల్గొని డ్రైనేజీ పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న, కంబాళాపురం గ్రామ కన్వీనర్ మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ వెంకటస్వామి మాజీ ఉపసర్పంచ్ కృష్ణయ్య మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి జనవరి 21** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. ప్రజా పాలనలో భాగంగా అడ్డ గూడూరు మండల పరిధిలోని మానాయకుంట గ్రామంలో గ్రామ సభ నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుంగతుర్తి ఎమ్మెల్యే హాజరైయ్యారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీ అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు . ఈనెల 26వ తేదీ నుంచి అర్హులైన వారందరికీ అందించడమే లక్ష్యంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత పాలకులు పది సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు ప్రజా పాలనలో అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య తహసీల్దార్ శేషగిరిరావు, ఎంఈఓ సబిత, స్పెషల్ ఆఫీసర్ కృష్ణ, ఎంపీ ఓ ప్రేమలత,ఆర్ఐ ఉపేందర్, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్, బాలెంల సాగర్, బాలెంల సైదులు, ఫీల్డ్ అసిస్టెంట్ మేడ బోయిన శ్రీశైలం మేడ బోయిన శ్రీను, బోడ యాదగిరి, కడారి శ్రీను, గజ్జి లింగ మల్లు తరాల శ్రీశైలం, ఉప్పుల వినోద, కడారి పద్మ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రత పై పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై రమాకాంత్









**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండలం ప్రతినిధి జనవరి 21:** రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాలతో ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ హైస్కూల్ లో ఎస్సై ఎన్ రమాకాంత్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి వాహనదారుడు విధిగా హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడుపవద్దని మైనర్లు వాహనాలు డ్రైవింగ్ చేయరాదని, అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడుపవద్దని, త్రిబుల్ రైడింగ్ చేయరాదన్న అంశాలపై స్కూల్ విద్యార్థులకు ఎస్సై రమాకాంత్ అవగాహన కల్పించారు. అలాగే జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ప్రవేశపెట్టిన "ఖాకి కిడ్" కార్యక్రమం పై కూడా ధూమాల ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు సైబర్ క్రైమ్ లు ఎలా జరుగుతాయన్న అంశంపై అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ జరిగినప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు.

## నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డిని కలిసిన జనగామ నియోజకవర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటి నరేష్



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 21:** హైదరాబాద్ కోకా పేట్ నానక్ రామ్ గూడ లో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన జనగామ నియోజకవర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటి నరేష్ అనంతరం పలు రాజకీయ అంశాలు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఏ విధంగా వెళ్తున్న అంశాల మీద చర్చించాడు . ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ చాలా ఆత్మీయంగా ఎమ్మెల్యే పలకరించారని యోగ క్షేమాలు అడిగారని తెలియజేశారు.

## శ్రీరంగాపురం మండలంలో గ్రామ సభలు నిర్వహించిన అధికారులు





**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం మండలం ప్రతినిధి జనవరి 21:** శ్రీరంగాపురం మండల పరిషత్ అధికారుల సమక్షంలో మండల పరిధిలోని నాగసానిపల్లి, జానంపేట, కంబాళాపురం, తాటి పాముల గ్రామాల్లో గ్రామ సభలను అధికారులు నిర్వహించారు ప్రజలలో ఎలాంటి సందేహాలు లేకుండా అధికారులు వారితో మాట్లాడి గ్రామ సభలలో రైతు భరోసా,రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాల లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ 2వ డివిజన్ లో ప్రజాపాలన సమావేశం

- అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- కార్పొరేటర్,సుభాష్ నాయక్






**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి జనవరి 21:** తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ సుభాష్ నాయక్ ఆధ్వర్యంలో ప్రజా పాలన వార్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అర్హులైన వారి నుండి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సుభాష్ నాయక్ మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరు రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు కోసం మున్సిపల్ కార్యాలయంలో గాని, మీ సేవా కేంద్రంలో గాని దరఖాస్తు చేసుకొని అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మణిరమ్ నాయక్, శ్రీలత,అంజమ్మ, ధరణి కాలనీ అధ్యక్షులు ప్రకాష్, ఎస్ వి కాలనీ అధ్యక్షులు రాధ కిషన్ రావు ,పంచవటి కాలనీ అధ్యక్షులు, వంగ శ్రీనివాస్ రెడ్డి,డివిజన్ నాయకులు, మహిళలు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ సెంటర్ ను సందర్శించిన నేషనల్ హెల్త్ మిషన్ బృందం






**షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి జనవరి 21:** ఖానా పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అశోక్ నగర్ 1 సబ్ సెంటర్ కు పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ మానిటర్ టీం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నేషనల్ హెల్త్ మిషన్ బృందం సందర్శించారు.ఈసందర్భంగా సబ్ సెంటర్ లో జరుగుతున్న ఆరోగ్య కార్యక్రమాల మీద సర్వే చేశారు. నేషనల్ హెల్త్ మిషన్ సంబంధించిన ఆరోగ్య కార్యక్రమాల వివరాలు తెలుసుకున్నారు.సిబ్బంది చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ సి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఎన్ రాజ్ కుమార్ , పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ గాంధీ గ్రామ్ తమిళనాడు డాక్టర్ శ్రవణ్ కుమార్ ,డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ , పల్లె డాక్టర్ డాక్టర్ రాకేష్ వైద్య సిబ్బంది రాంప్రసాద్ రెడ్డి రమాదేవి రమ్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమమే పరమావధిగా, అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నాం





: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 21:** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లోని డివిజన్ 1,15,17,19,20 ల లోని పలు కాలనీల్లో 4.19 కోట్లతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు, భూగర్భ డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్ పనులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా గత పదేళ్ల కాలంలో నిజాం పేట్ కార్పొరేషన్ ను కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరిచి మోడ్రన్ కార్పొరేషన్ గా అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా నిజాం పేట్ కార్పొరేషన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు.

**శంకుస్థాపన కార్యక్రమ వివరాలు....**

15వ డివిజన్ పరిధిలోని పత్తికొండ చెరువు నుంచి బెరేకా చర్చి వరకు 8 లక్షల వ్యయంతో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజ్ & సిసి రోడ్డు పనులకు, సాయిబాబా దేవాలయం వద్ద 40 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులు, రాజీవ్ గాంధీ నగర్ నందు 20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులు... 17 వ డివిజన్ నందు గల కౌసల్య కాలనీలో 60 లక్షల వ్యయంతో గ్రంథాలయం మరియు డ్వాక్రా బిల్డింగ్ నిర్మాణం, సాయి క్రిషాజ హిల్స్ నందు 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. 1 వ డివిజన్ లో - 85.00 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు & స్టాం వాటర్ లైన్ పనులు.... 19 డివిజన్ పరిధిలోని లక్ష్మీ కాలనీలో 10 లక్షల తో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ పనులు... 20 వ డివిజన్ పరిధిలో 8.00 లక్షల రూపాయలతో చేపట్టనున్న స్టాం వాటర్ లైన్ పనులు.... ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు ఆగం రాజు, కాసాని సుధాకర్ ముదిరాజ్, గాజుల సుజాత, రాఘవేందర్ రావు, బాలాజీ నాయక్, జ్యోతి నరసింహారెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, సలీమ్, మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు సాంబ శివారెడ్డి, స్వామి, అజయ్ చౌదరి, ప్రదీప్, జశ్వంత్, వైయస్, మేకల మధుసూదన్, రవీందర్ రెడ్డి, శివ, ఖాన్, దూసకంటి వెంకటేష్, సలీం, మహిళా నాయకురాలు క్రిష్ణ మంజరి, స్వర్ణ కుమారి, యూత్ నాయకులు బద్రి, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హుల జాబితాలో పేర్లు లేని వారు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలి








పెద్ద పాపయ్య పల్లె గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 21:** ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు నిర్వహిస్తున్న లబ్దిదారుల ఎంపిక, కొత్త దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను అధికారులు పకడ్బందీగా నిర్వహించారు . మంగళవారం ఈ మేరకు హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లె గ్రామంలో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీ లను తప్పకుండా అమలు చేయాలన్నారు. అర్హులైన ప్రతి లబ్దిదారునికి పథకాలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే అన్నీ వార్డుల్లో చాలా మంది లబ్దిదారులు దరఖాస్తులు చేసుకొని ఉన్నారని, అయితే కొంత మంది పేర్లు మాత్రమే అర్హుల జాబితాలో వచ్చాయని, అర్హులైన వారందరికి లబ్ది జరిగేలా ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. అర్హుల జాబితాలో పేర్లు లేని వారు తిరిగి దరఖాస్తులు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, లబ్దిదారులు వార్డు సభ్యులను సద్వినియోగం చేసుకొని అర్హుల జాబితాల్లో పేర్లు లేని వారు తిరిగి దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మదుర చారిటబుల్ ట్రస్ట్ వారి సేవలు ఎనలేనివి

పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి





**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 21:** మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గ ఉప్పల్ డివిజన్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మధుర చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మరియు మధుర చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఉప్పల్ డివిజన్ లో గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి డిగ్రీ కళాశాలలో 37 కంప్యూటర్లు మరియు ఎల్ఈడి స్క్రీన్స్ వైట్ బోర్డ్ లు నోటీస్ బోర్డ్ లు, కంప్యూటర్ చైర్స్, కప్ బోర్డ్స్ సిట్టింగ్ చైర్స్, టేబుల్స్ అందజేశారు. రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా విద్యార్థిని విద్యార్థులకు మధుర చారిటబుల్ ట్రస్టు ద్వారా అన్ని రకాల సేవలను అందజేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా పై చదువులు చదవ లేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు, విదేశాల్లో చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగింది అని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్ ది అని ఆయన తెలియజేశారు. రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ లలో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మధుర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు

## పేద ప్రజల అభ్యున్నతి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యం

కాంగ్రెస్ నేత ముదిరెడ్డి లక్ష్మారెడ్డి



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి, జనవరి 21:** సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజా పాలన పేదల అభ్యున్నతి లక్ష్యం గా పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముదిరెడ్డి లక్ష్మారెడ్డి అన్నారు. నియోజవర్గ కేంద్రమైన మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని 13 వ వార్డులో జరిగిన ప్రజా పాలన దరఖాస్తు ల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత పదేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం రేషన్ కార్డులు ఇవ్వలేని దయనీయమైన పాలన అందించిందని తెలిపారు. దీంతో సంక్షేమ పథకాలకు ప్రజలు దూరం అయ్యారని తెలిపారు. గ్రామీణ మారు మూల ప్రాంతాల్లోని పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, ఇంటి స్థలాలు అందజేయనుంది అని తెలిపారు. కార్యక్రమంలో వెర్మరెడ్డి వెంకట రెడ్డి, యదులపురం వేంకటేశ్వర చారి, అధికారులు పాల్గొన్నారు

# అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించాలి

: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి జనవరి 21:** అర్హులైన లబ్ధిదారులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై మంగళవారం నల్లబెల్లి మండలం రెలకుంట అర్షనపల్లి గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, ఇందిరమ్మ ఇండ్ల నోడల్ అధికారి జడ్పి సీఈవో రాంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇది నిరంతర ప్రక్రియ, జాబితాలో పేరు నమోదు కాని వారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలే కాకుండా గ్రామ సమస్యలపై దరఖాస్తు చేసినట్లయితే అట్టి దరఖాస్తులు కూడా స్వీకరించి రిజిస్టర్ లలో నమోదు చేయాలని అన్నారు. ఏదైనా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించుట కృషి చేస్తానని పేర్కొన్నారు. నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సభ నిర్వహించగా అక్కడ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణానికి సమీపంలో కిరాణా షాపు వలన ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నామని విజ్ఞప్తి చేయగా అందుకు సంబంధిత అధికారులు సంప్రదించి సమస్య పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు అనంతరం నర్సంపేట లోని ముదిరాజ్ మండలం సర్వపురం వార్డు మెంబెర్ 6 లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభ లో ప్రజల సమస్యల పై ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,రేషన్ కార్డుల పై సర్వే నిర్వహించిన తీరును పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల తహశీల్దార్ కృష్ణా,మండల ప్రత్యేక అధికారి సీపీఓ గోవింద రాజన్ నర్సంపేట ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ జోనా, సర్పంచ్ శ్రీదేవి మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు, పంచాయితీ సెక్రటరీ లు,వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వ్యాధుల పట్ల అవగాహన సదస్సు కార్యక్రమం

**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ మండల ప్రతినిధి జనవరి 21** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాలతో గిరిజన ప్రాంతంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కళా జాతర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో మంగళవారం రోజున అంబటి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ కళ్యాణి అధ్యక్షతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలిమెల మండలం లోని సర్వాయి పేట పలిమెల పంకన గ్రామ పంచాయతీల్లో సాంస్కృతిక కళా బృందం సభ్యురాలు శిరీష కళా జాతర కార్యక్రమం నిర్వహించారు . ఇట్టి కార్యక్రమం పలిమెల మండలంలోని గిరిజన గ్రామ పంచాయతీ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత కీటక జనిత అంటూ వ్యాధులు వ్యాధులపై అవగాహన చేతులో భాగమే గర్భిణీల నమోదు ముందస్తు, చిన్న పిల్లలకు టీకాలు వేయించడం దోమల నివారణకు అవగాహన దోమల పట్ల నిర్లక్ష్యం చేసినట్లయితే ఎదిగి మనలను కాటు వేస్తాయి దోమ కాటు వలన మనకు సంభవించే జబ్బులు మలేరియా డెంగ్యూ ఫైలేరియా లాంటి వ్యాధులు వస్తాయన్నారు. మత్తు పానీయాలు మత్తు పదార్థాలు సేవించి నట్లయితే టిబి క్యాన్సర్ లాంటి వాటికి గురవుతుంటారు అని అన్నారు అపరిచిత వ్యక్తులతో విచ్చలవిడి అక్రమ సంబంధాల వలన ఎయిడ్స్ వ్యాధి సోకుతుందన్నారు రెండు వారాలకు మించి దగ్గు వస్తున్నట్లయితే పరీక్షకు సహకరించాలని అనుమానిక మచ్చలు స్పర్శ లేని అనుమానిత మచ్చలు ఉన్నట్లయితే నిర్ధారణ పరీక్షలపై వైద్య ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని అదే విధంగా 102 వాహన సేవలు 108 వాహన సేవలను వినియోగించాలని వివరిస్తూ మరియు కళా జాత బృందం పాటల రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు డాక్టర్ రఘు రామన్ సోనాజీ హెచ్ సి ఓ సత్యనారాయణ హెల్త్ అసిస్టెంట్ మసూక్ అలీ హెల్త్ సూపర్వైజర్ ఆదిలక్ష్మి శ్రీలత ఎఎన్ఎం లు పాల్గొన్నారు



# జిహెచ్ఎంసి బల్దియా కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 21:** జిహెచ్ఎంసి మున్సిపల్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26000 వేల రూపాయలు అమలు చేయాలని జరగబోయే జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని ఒంటిగంటకు జిహెచ్ఎంసి కార్మికులతో కలిసి సూరారం డివిజన్ సంజయ్ గాంధీ నగర్ వార్డు ఆఫీస్ దగ్గర కరపత్రం విడుదల చేసిన అనంతరం సిఐటియు కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కీలు కాని లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 100 కార్పొరేషన్ డివిజన్ లో 20 వేల మంది మున్సిపల్ సిబ్బంది కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎన్ ఎమ్ ఆర్ ఫిక్స్ పై తదితర పద్ధతుల్లో ఉద్యోగులు కార్మికులు పనిచేస్తున్నారని సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్నా పర్మినెంట్ కనీస వేతనాలు అమలు కావడం లేదని అర్హత కలిగిన వారికి ప్రమోషన్ లు ఇవ్వడం లేదని అనేక మున్సిపల్ కార్పొరేషన్ లలో కార్మికులకు ఎలాంటి రక్షణ సదుపాయాలు కల్పించకపోవడం తో పనిచేసే క్రమంలో ప్రమాదాలు జరిగి అనేక మంది మరణిస్తున్నారని అటువంటి వారికి ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం చెల్లించడం లేదని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని పారిశుద్ధ్య కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని శాశ్వతమైన పనులకు శాశ్వతమైన కార్మికులను నియమించాలని భారత రాజ్యాంగం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మరియు రాష్ట్ర హైకోర్టు చెబుతున్నప్పటికీ ఏ ఒక్కటి అమలుకు నోచుకోవడం లేదని జిహెచ్ఎంసి మున్సిపల్ కార్మికుల పర్మనెంట్, కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు కై, జిహెచ్ఎంసి లో పని చేస్తున్నా ఇల్లు లేని పారిశుద్ధ్య కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు 25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని దహన సంస్కారాలు కు 30 వేల రూపాయలు ఇవ్వాలని జిహెచ్ఎంసి సూపర్వైజర్ లకు ప్రస్తుతం చెల్లిస్తున్న వేతనాలను 35 వేలకు పెంచాలి పెట్రోల్ అలవెన్సులు ఇవ్వాలని జిహెచ్ఎంసి పరిధిలో గత మూడు సంవత్సరాల నుండి వయసు పై బడిన వారు ప్రమాదం జరిగి మరణించిన వారు లాంగ్ ఆబ్సెంట్ పెట్టుకున్న వారు సుమారు 3000 మంది కుటుంబ సభ్యులకు పని కల్పించాలని సమస్యను తక్షణమే పరిష్కరించాలని నేడు గ్రేటర్ హైదరాబాద్ జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం వద్ద జరుగుతున్న మహాధర్నా ను మునిసిపల్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఈ దేవదానం సిఐటియు మండల నాయకులు పసుల అంజయ్య మున్సిపల్ కార్మికులు కౌసల్య రాములమ్మ పెంటమ్మ ధనమ్మ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## స్పౌజ్ బదిలీల జివో విడుదల చేసిన సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన పిఆర్ టి యూ తెలంగాణ అధ్యక్ష కార్యదర్శులు

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు జనవరి 21:** ఎన్నాళ్ల నుండో ఎదురు చూస్తున్న స్పౌజ్ టీచర్ల కల హర్షవర్ధన్ రెడ్డి వల్ల సాకారం అయిన వేళ రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పిఆర్ టి యూ తెలంగాణ నిజామాబాద్ జిల్లా శాఖ తరపున అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి ప్రధాన కార్యదర్శి కనకపురం రవీందర్ లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కృపాల్ సింగ్ మాట్లాడుతూ జి.వొ. 317 వల్ల గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల నష్ట పోయిన స్పౌజ్ ఉపాధ్యాయులు రాష్ట్రం లోని 834 స్పౌజ్ ఉపాధ్యాయులకు మరియు దాంట్లో భాగంగా నలుగురు నిజామాబాద్ జిల్లా నుండి ఇతర ప్రాంతాలకు, 51 మంది ఇతర జిల్లాల నుండి నిజామాబాద్ జిల్లా కు బదిలీల్లో రానున్నారు. వారందరికీ స్వాగత శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి కనకపురం రవీందర్ మాట్లాడుతూ స్పౌజ్ బదిలీలు కేవలం గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మరియు పిఆర్ టి యూ తెలంగాణ వల్లనే సాధ్యమైందని, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## నకిలీ వీసా ఇచ్చి మోసం చేసిన కేసులో నిందితుడికి 3 సంవత్సరాలు జైలు శిక్ష 1000 రూపాయల జరిమాన

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 21:** జగిత్యాల జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాగోజిపేట గ్రామానికి చెందిన రాపల్లి నాగేష్ కు నిజామాబాద్ జిల్లా భీమ్ గల్ గ్రామానికి చెందిన ఎగోలము మనోజ్ కుమార్ తో దుబాయ్ లో పరిచయం ఏర్పడింది. మనోజ్ తన దగ్గర దుబాయి దేశానికి చెందిన అలికో కంపెనీకి చెందిన వీసాలు ఉన్నాయని నమ్మించి రాపల్లి నాగేష్ మరియు అదే గ్రామానికి చెందిన మరో ఆరుగురు దగ్గర ఒక్కొక్కరి వద్ద 40,000 రూపాయల చొప్పున మొత్తం 2,40,000/- రూపాయలు తీసుకొని నకిలీ వీసాలు ఇవ్వడం జరిగింది. తమకు ఇచ్చిన వీసాలు నకిలీ వని గమనించిన రాపల్లి నాగేష్ మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా నిందితుడు ఎగోలము మనోజ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు కేసు విచారణలో భాగంగా కోరుట్ల జడ్జి శ్రీమతి పావని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సాక్షులను విచారించిన అనంతరం నిందితుడు మనోజ్ కుమార్ కు 3 సంవత్సరాలు జైలు శిక్ష 1000 రూపాయల జరిమానా విధించారు ఈ యొక్క కేసులో ఎపీపీ గా ప్రణయ్ కుమార్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గా ఎస్సైలు శ్యామ్ రాజ్, వి.వెంకటేశ్వర్ రావు సి ఎం ఎస్ ఎస్సై శ్రీకాంత్ కోర్టు కానిస్టేబుల్ మహేశ్వర్ నిందితుని కి శిక్ష పడడం లో గౌరవ కోర్టుకు సాక్షాధారాలు అందించడం లో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేస్ లో నిందితుడు కి జైలు శిక్ష పడటం లో కృషి చేసిన పోలీసు అధికారుల ను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## ఇగురపు లింగమ్మ ఆమె కుమారులకు రైతు భరోసా ఇవ్వవద్దని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన అల్లంల స్వామి



**కేతన పల్లి మున్సిపాలిటీ ప్రతినిధి జనవరి 21:** మంచిర్యాల జిల్లా కాసి పేట మండలం పల్లంగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 37/ఆ,లో మూడు ఎకరాల భూమిలో గత 30 సంవత్సరాలుగా భూమిని సాగు చేస్తూ జీవనం సాగిస్తుండగా తమ భూమిపై ఇతరులు రైతు భరోసా పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వారికి రైతు భరోసా ఇవ్వకూడదని పల్లంగూడ గ్రామానికి చెందిన అల్లంల స్వామి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి లో దరఖాస్తు చేశారు. 2001 సంవత్సరంలో మా తండ్రిగారు అల్లంల మల్లయ్య సాదా బైనామా తో భూమి కొనుగోలు చేసినారని అప్పటినుండి అల్లంల మల్లయ్య పేరు మీద ఉండడంతో మేము కాస్తు లో ఉన్నామని 30 సంవత్సరాల తర్వాత ఇతరులు ఇగురపు లింగమ్మ ఆమె కుమారులు తమ భూమిపై అభ్యంతరం వ్యక్తం చేస్తుండడంతో ఈ విషయంలో మేము కాసి పేట మండల తహసిల్దార్ ను సంప్రదించగా గిర్దావార్ ను విచారణ నిమిత్తం పంపించారు. వారు విచారణ చేసి మోకా పై మేమే ఉన్నట్లు నిర్ధారణ చేశారు. మోకా పై మేమే ఉన్నట్లు స్పష్టత వచ్చినప్పటికి వారు మాపై తిరుగుబాటు చేశారు. ఈ విషయంలో మేము న్యాయస్థానాన్ని ఆశ్రయించామని అల్లంల స్వామి తెలిపారు. ఇగురపు లింగమ్మ మరియు వారి కుమారులు రెవెన్యూ అధికారులను తప్పు త్రోవ పట్టించి రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి రైతు భరోసా తీసుకునేందుకు, పొందెందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. మేము గత 30 సంవత్సరాలుగా కాస్తు లో ఉండగా ఇగురపు లింగమ్మ వారి కుమారులకు రైతు భరోసా ఇవ్వకూడదని అల్లంల స్వామి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

## పెట్టుబడుల వేట

-మొదటిపేజీ తరువాయి


విజయవంతమయ్యాయని తెలంగాణ ప్రతినిధుల బృందం తెలిపారు. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్‌లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసిందని చెప్పారు. తెలంగాణలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రపంచ దిగ్గజ సంస్థ యూనిలీవర్ ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నారు. కాగా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనవరి 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు దావోస్‌లో పర్యటించనున్నారు. ఆయన వెంట మంత్రి శ్రీధర్‌బాబు ఉంటారు. సింగపూర్‌లో స్కిల్ యూనివర్సిటీతో ఒప్పందాలు చేసుకుంటారు. దాంతోపాటు.. పలు సంస్థలతో పెట్టుబడులపై సంప్రదింపులు జరుపుతారు. దావోస్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫ్ సందర్భంగా ప్రవాస భారతీయులతో భేటీకానున్నారు. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలను రూపొందించినట్లు తెలుస్తోంది.

## ఆ రంగంలో కొత్తగా 5 లక్షల ఉద్యోగాలు

-మొదటిపేజీ తరువాయి


దృష్టి సారించాలని కోరారు. ఒడిశాలోని కోణార్క్‌లో జరిగిన ఓ జాతీయ సదస్సులో కిషన్ రెడ్డి ప్రసంగించారు. దేశానికి ఏడాదికి 2 బిలియన్ టన్నుల బొగ్గు అవసరమని, 2040 నాటికి డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుకుంటుందని అన్నారు. థర్మల్ పవర్ డిమాండ్‌లో 72 శాతం ఫలించిందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. 2014తో పోలిస్తే బొగ్గు ఉత్పత్తి 76 శాతం పెరిగి 2024 నాటికి 997 మిలియన్ టన్నులకు చేరుకుందన్నారు. '2030 నాటికి 1.5 బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయ బొగ్గు ఉత్పత్తి విలువ దాదాపు రూ.1.86 లక్షల కోట్లు. కోల్ రంగం 2 శాతం సహకరిస్తుంది' అని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు. 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గు గ్యాసిఫికేషన్ సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రూ.8,500 కోట్లతో కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టును ప్రారంభించిందని కిషన్ రెడ్డి తెలిపారు. నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్ట్ గనుల అన్వేషణను ప్రోత్సహించడానికి ఇప్పటివరకు 329 ప్రాజెక్టులకు నిధులు సమకూర్చిందని పేర్కొన్న కిషన్ రెడ్డి, ఖనిజాల అన్వేషణను ప్రోత్సహించడానికి , ఇలాంటి ట్రస్టులను ఏర్పాటు చేయడానికి నిధులను ఉపయోగించాలని రాష్ట్రాలను కోరారు. అక్రమ మైనింగ్‌ను నిరోధించేందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అక్రమ మైనింగ్‌ను అరికట్టేందుకు కేంద్రం మైనింగ్ నిఘా వ్యవస్థను ప్రారంభించిందని, దీనిని అరికట్టేందుకు రాష్ట్రాల సహకారం తీసుకోవాలని కిషన్‌రెడ్డి కోరారు. గనుల రవాణా బిడ్డింగ్ ద్వారా 2015లో రూ.55,636 కోట్లు రాగా, 2024లో రాయల్టీ రూపంలో రాష్ట్రాలకు రూ.2.69 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని ఆయన పేర్కొన్నారు. కీలకమైన ఖనిజాల అన్వేషణలో దేశం త్వరలో గ్లోబల్ లీడర్‌గా అవతరించనుందని కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు అలాగే ఖనిజాలను పొందడానికి దేశం ప్రపంచ బిడ్‌లలో పాల్గొంటున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.

# సన్నీడియోల్-గోపీచంద్ మూవీ కోసం ఏకంగా నలుగురు యాక్షన్ డైరెక్టర్లు !




టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో వస్తున్న చిత్రం జాట్ బాలీవుడ్ స్టార్ యాక్టర్ సన్నీడియోల్ హీరోగా నటిస్తున్నాడు. ఎస్‌డీజీఎం ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. రెజీనా కసాండ్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ సినిమాలో హైఆక్టేన్ యాక్షన్ స్టంట్స్ థ్రిల్ అందించబోతున్నాయట. అంతేకాదు తాజా టాక్ ప్రకారం ఈ సినిమా కోసం ఏకంగా నలుగురు యాక్షన్ డైరెక్టర్లు పనిచేస్తున్నారు. అనల్ అరసు, రామ్–లక్ష్మణ్, నాగవెంకట్, పీటర్ హెయిన్స్ టీం జాట్ కోసం ఇంటెన్స్ ఫైట్ సీక్వెన్స్, యాక్షన్ సీన్లను రెడీ చేస్తుందని ఇన్‌సైడ్ టాక్. గోపీచంద్ మలినేని నుంచి ఎలాంటి యాక్షన్ మూవీ వస్తుందో చెప్పేందుకు ఈ ఒక్క అప్‌డేట్ చాలు. ఇటీవలే విడుదలైన ట్రైలర్ సినిమా ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ రణ్‌దీప్ హుడా విలన్‌గా నటిస్తున్నాడు. ఈ మూవీకి టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రానికి రిషి పంజాబి సినిమాటోగ్రాఫర్. అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైనర్.గోపీచంద్ మలినేని బీటౌన్ జాట్ సినిమాతో డెబ్యూ ఇస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.

## ఏసుబాయిగా రష్మిక మందన్నా..




పుష్ప ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్‌తో నేషనల్ క్రష్‌గా మారిపోయింది కన్నడ సోయగం రష్మిక మందన్నా గ్లామరస్ పాత్రలతో నటనకు ఆస్కారమున్న రోల్స్‌లో నటిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తుంటుంది రష్మిక. ఈ భామ ఖాతాలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఈ భామ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా వస్తోన్న ఈ మూవీకి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు.


ఈ చిత్రంలో విక్కీ కౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. ఇందులో రష్మిక ఛత్రపతి శివాజి సతీమణి మహారాణి ఏసుబాయిగా నటిస్తోంది. ఈ మూవీని ఫిబ్రవరి 14న విడుదల చేయబోతున్నారు. ప్రతి గొప్ప రాజు వెనుక అసమానమైన బలం కలిగిన రాణి ఉంటుంది. స్వరాజ్యం గర్వపడే మహారాణి యేసుబాయి.. అని ట్వీట్ చేస్తూ తన పాత్ర లుక్‌ను షేర్ చేసింది రష్మిక మందన్నా. ఈ మూవీ ట్రైలర్ రేపు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించింది. ఇందులో రష్మిక పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉండబోతుందని తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. కథానుగుణంగా సినిమా పూర్తిగా మరాఠి భాషలో సాగనుందని బీటౌన్ సర్కిల్ టాక్. ఈ నేపథ్యంలో రష్మిక మరాఠి భాష నేర్చుకుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయి. మ్యాడ్‌డాక్ ఫిలిమ్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.

## ఆ రెండు క్షణాలకే భయపడతాను..



మాధవన్ గురించి ప్రత్యేకించి పరిచయం అక్కర్లేదు. సంబంధం లేకుండా అభిమానులను సొంతం చేసుకున్నారు. తాజాగా ఆయన నటించిన 'హిసాబ్ బరాబర్' (జీ5 వేదికగా విడుదల సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి మాట్లాడారు. తను నటించిన సినిమా రిలీజ్ అవుతుందంటే ఇప్పటికీ ఎంతో భయపడతానని అన్నారు. "మరికొన్ని గంటల్లో నా సినిమా ప్రేక్షకుల ముందుకురానుందంటే భయాందోళనకు గురవుతాను. నిజం చెప్పాలంటే నా కెరీర్‌లో రెండే క్షణాలు తెగేంత ఉత్కంఠ కలిగిస్తాయి. సినిమా షూట్‌లో మొదటి రోజు భయం వేస్తుంది. అలాగే సినిమా విడుదల మొదటి రోజు అలాంటి ఆందోళనే ఉంటుంది. రిలీజ్ రోజు ప్రజల అభిప్రాయాలు బయటకు వస్తాయి. ఆశించిన స్థాయిలో లేకపోతే 'నీ గేమ్ ఓవర్' అని అంటారేమోనని భయపడతాను. ఇలాంటి పరిశ్రమలో 25 ఏళ్లుగా కొనసాగతం సులభం కాదు. కొందరు హీరోలు 25 నెలల్లోనే అవకాశాలు కోల్పోతారు. ఈ విషయంలో నేను అదృష్టవంతుడిని. నన్ను ఎంతో మంది ప్రేక్షకులు ఇప్పటికీ ఆదరిస్తున్నారు. వారందరికీ కృతజ్ఞతలు. ఆ అభిమానమే నన్ను ఇంకా పరిశ్రమలో కొనసాగేలా చేశాయి. అది లేకపోతే నేను ఎప్పుడో కనుమరుగయ్యేవాడిని" అని చెప్పారు. ఇదే వేదికపై ఓటీటీల (%ఋు వీశీజఱవం%) గురించి మాట్లాడారు."ఒక్కోసారి కథ ఆధారంగా నిడివి ఎక్కువ ఉన్న కంటెంట్ చేయాల్సి వస్తుంది. వాటిని థియేటర్‌లో విడుదల చేయలేం. ఇప్పటివరకు ఓటీటీలో వచ్చిన నా ప్రాజెక్ట్‌లన్నీ మంచి ఆదరణను సొంతం చేసుకున్నాయి. కొని సిరీస్‌లు అయితే ఎనిమిది ఎపిసోడ్‌లు కూడా ఉన్నాయి. అలాంటి కథను తగ్గించి థియేటర్‌లో విడుదల చేయలేం కదా.. ఇప్పుడు 'హిసాబ్ బరాబర్' (%ఎఱయిఋఎ ధ్ఋతీఋఎఋతీ%) కూడా అలాంటి కథే. అందుకే ఓటీటీలో విడుదల చేస్తున్నాం" అని అన్నారు. మాధవన్ హీరోగా అశ్వినీధీర్ తెరకెక్కించిన చిత్రం 'హిసాబ్ బరాబర్'. ఇందులో ఆయన నిజాయితీ గల టికెట్ కలెక్టర్ పాత్రలో నటించారు. ఈ నెల 24 నుంచి జీ5 వేదికగా స్ట్రీమింగ్ కానుంది.

## నాగ చైతన్య నెక్ట్స్ సినిమా.. విలన్ ఫిక్స్



నాగచైతన్య 'తండేల్' సినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్నారు. ఫిబ్రవరి 7న విడుదల కానుంది. ఆ తరవాత కార్తీక్ దండు సినిమా మొదలు కానుంది. 'విరూపాక్ష'తో అందరి దృష్టినీ తన వైపు తిప్పుకొన్నారు కార్తీక్ ఇప్పుడు నాగచైతన్య కోసం ఓ థ్రిల్లర్ కథ సిద్ధం చేసుకొన్నారు. ఆర్టిస్ట్‌లు, టెక్నికల్ టీమ్ సెలక్షన్‌లో చిత్రం బృందం బిజీగా ఉంది. కథానాయికగా చాలా పేర్లు వినిపిస్తున్నాయి. పూజా హెగ్డే, శ్రీ లీల , మీనాక్షి చౌదరి ఇలా చాలా పేర్లే వినిపిస్తున్నాయి. మీనాక్షి లేదంటే.. శ్రీలీల ఖరారు కావొచ్చని తెలుస్తోంది. అలాగే టైటిల్ విషయంలోనూ చర్చ జరుగుతోంది. 'వృష కర్మ' అనే పేరు పరిశీలిస్తున్నట్లు సమాచారం. తాజాగా విలన్ కూడా ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. ఈసారి చైతూ కోసం బాలీవుడ్ విలన్ ని రంగంలోకి దింపే ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్పర్ష్ శ్రీవాత్సవ ఇప్పుడు చైతూతో ఢీకొట్టతున్నాడు. 'బాలికా వధూ" సీరియల్‌తో బాలీవుడ్ దృష్టిని ఆకట్టుకొన్నాడు శ్రీవాత్సవ. ఆ తరవాత 'లా పతా లేడీస్'తో ప్రేక్షకులకి' మరింత దగ్గరయ్యాడు. తనకు దక్షిణాదిన ఇదే తొలి సినిమా. త్వరలోనే లుక్ టెస్ట్ కూడా జరగబోతోంది. విలన్ పాత్ర రెగ్యులర్ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా ఉండబోతోందని తెలుస్తోంది. దాదాపు రూ.100 కోట్లతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్టు ఇన్ సైడ్ వర్గాల టాక్. త్వరలో పూర్తి వివరాలు బయటకు వస్తాయి.